

వేములవాడ : 28వ వార్డులో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రాజు, నాయకులు



వేములవాడ : పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగ రమేశ్ కు కరపత్రాన్ని అందజేసి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని కోరుతున్న నాయకులు



వేములవాడ : వృద్ధురాలిని ఓటు వేయాలని సంక్షేమ పథకాలు వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బీఆర్ఎస్ ప్రచార హోరు

- ఇంటింటా తిరుగుతూ.. సంక్షేమాన్ని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించిన నాయకులు

**వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం బీఆర్ఎస్ నాయకులు వాడవాడలా తిరుగుతూ ప్రచారాన్ని హోరెత్తించారు. ఇంటింటా తిరుగుతూ సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. వేములవాడ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.**

వేములవాడ, అక్టోబర్ 28: వేములవాడ పట్టణంలో వాడవాడలా బీఆర్ఎస్ పార్టీ ప్రచార జోరు పెంచింది. శనివారం వేములవాడ పట్టణంలోని 19, 20, 28 వార్డుల్లో కౌన్సిలర్లు, నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూనే రేపటి రోజున ఇవ్వబోయే రూ.5 వేల పెన్షన్, 16 వేల రైతు బంధు, బీమా వంటి పథకాలపై వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీ నరసింహారావును గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు పుల్కం రాజు, పట్టణ రైతుబంధు సమితి అధ్యక్షుడు లైశెట్టి మల్లేశం, కౌన్సిలర్లు కుమ్మరి శిరీష, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి రామచందర్, ఇప్పపూల అజయ్,గోలి మహేశ్, కో ఆప్షన్ సభ్యులు బాబు, నాయకులు రామతీర్థపు రాజు, కుమ్మరి శ్రీనివాస్, గూడూరు మధు వెంగళ శ్రీకాంత్ గౌడ్, కృష్ణమూర్తి, తల్లం రాజేంద్రప్రసాద్, బాబా, వెంకట్ రెడ్డి, చేపూరి రవీందర్, మహేందర్ యాదవ్, పెంట బాబు తదితరులు పాల్గొన్నారు.

**కోనరావుపేటలో..**

కోనరావుపేట, అక్టోబర్ 28: మండలంలోని సుద్దాల, ధర్మారం, నిజామాబాద్, మరిమడ్లతో పాటు పలు గ్రామాల్లో వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా గులాబీదండు జోరుగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నది. తొమ్మిదిన్నరేండ్లలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను గడగడపకూ వివరిస్తూ తమదైన శైలిలో దూసుకెళ్తున్నారు. శనివారం ధర్మారం గ్రామంలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ స్థానిక నేతలతో కలిసి ఇంటింటా ప్రచారం చేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇక్కడ నేతలు కాశవేణి మహేష్, ఉప్పుల ప్రదీప్, శ్రీనివాస్‌గౌడ్, కచ్చకాయల మహేశ్, తాళ్లపల్లి శ్రీకాంత్, గంగుల ప్రశాంత్, పరశురాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**ఎదురుగట్లలో..**

వేములవాడ రూరల్, అక్టోబర్ 28 : వేములవాడ రూరల్ మండలం ఎదురుగట్ల గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి మాట్లాడుతూ, మూడోసారి ముఖ్యమంత్రిగా సీఎం కేసీఆర్‌ను వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనరసింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఇంటింటికీ బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంగరాజు, శ్రీనివాస్, మహేశ్, తదితరులు ఉన్నారు.



కోనరావుపేట : ధర్మారం గ్రామంలో చల్మెడకు మద్దతుగా ప్రచారం చేస్తున్న ఎంపీపీ, నేతలు

**బీఆర్ఎస్‌ను ఆదరించండి**

రుద్రంగి, అక్టోబర్ 28: అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రుద్రంగి మండల కేంద్రంలోని 7, 8, 9 వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా గడపగడపకూ వెళ్లి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ కంటె రెడ్డి, కోఆప్షన్ సభ్యులు జమీల బేగం, నాయకులు మంచె రాజేశం, కేసీరెడ్డి నర్సరెడ్డి, చెప్యాల గణేశ్, దయ్యాల కమలాకర్, మాడిశెట్టి ఆనందం, బండారి నర్సయ్య, దయ్యాల నారాయణ, ఉప్పులూటి గణేశ్, కాదాసు లక్ష్మణ్, అంబటి రాములు, తలారి నర్సయ్య, పోగుల నర్సయ్య, కొడగంటి శ్యామ్, గెంటె ప్రశాంత్, బోయిని చంద్రయ్య, పాల నర్సయ్య, మంచె రమేశ్, వెంగల మల్లేశం, మోహన్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



కోనరావుపేట మండలంలోని సుద్దాల గ్రామంలో చల్మెడకు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న నేతలు



వేములవాడ రూరల్ : ఎదురుగట్లలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొస్కుల రవి



రుద్రంగిలో చల్మెడ లక్ష్మీ నరసింహారావుకు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ, సెస్ డైరెక్టర్, బీఆర్ఎస్ నాయకులు

## ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేయాలి

బోయినపల్లి, అక్టోబర్ 28: కార్యకర్తలు, నా యకులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ విజయానికి సమిష్టిగా కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు కో రారు. శనివారం బోయినపల్లిలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థిగా సుంకె రవిశంకర్ పేరును ఖరారు చేయగా ఆయన గెలుపును కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర నాయకులు జోగినపల్లి ప్రేంసాగర్‌రావు, డీసీఎంఎస్ ఉమ్మడి జిల్లా మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, మండల పార్టీ అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య, సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సు ధాకర్, మండల రైతుబంధు సమితి కన్వీనర్ లచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ నాగయ్య, సర్పంచులు పాల్గొన్నారు.

## అక్రమంగా గుడుంబా విక్రయిస్తే చర్యలు

కోనరావుపేట, అక్టోబర్ 28: అక్రమంగా గుడుంబా విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. కమ్మరిపేట తండాలో ఎక్సైజ్ పోలీసులతో కలిసి సంయుక్తంగా గు డుంబా తయారీ చేస్తున్న వ్యక్తులను పట్టుకున్నారు. అనుమానితులైన మాలోతు సుగుణ, మాలోతు మంగ్లీ, మాలోతు సుశీల, మాలోతు దేష్యాలపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఎల్ల పోశెట్టికి తెలంగాణ మకుటం పురస్కారం

వేములవాడ టౌన్, అక్టోబర్ 28 : వేములవాడ నృత్య కళానికేతన్ సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్ల పోశెట్టికి అక్కినేని నాగేశ్వర్‌రావు శత జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ కళామందిరంలో తెలంగాణ మకుటం ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అభినందన చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుల చేతుల మీదుగా అందజేశారు. ఎల్ల పోశెట్టి సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ చలనచిత్ర దర్శకుడు, హాస్య దర్శక సార్వభౌమ రేలంగి నర్సింహారావు, నాదమునుల రామారావు, వెంపటి శ్రీరామచంద్రమూర్తి, ప్రముఖ న్యాయవాది సీవీఎల్ నరసింహారావు, ప్రముఖ టాలీవుడ్ నటులు గడ్డం స్రవంతి, అభినందన, పూర్ణిమ, స్నేహారెడ్డి, విస్సాప్రగడ, అనూరాధ, చిలుకగట్టు తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ మకుటం పురస్కారాన్ని అందుకుంటున్న ఎల్ల పోశెట్టి